

# ప్రజాజ్యోతి

నిజామాబాద్ కామారెడ్డి

శనివారం । 7 । జూన్ । 2025 పేజీలు 5


## సాటాపూర్ లో కవిత

**రాములోరి విగ్రహ ప్రతిష్టాపనకు హాజరు**



**రెంజల్, జూన్ 06(ప్రజాజ్యోతి ):** రెంజల్ మండలంలోని సాటాపూర్ గ్రామంలో సీతారామచంద్ర స్వామి విగ్రహ ప్రతిష్టాపన నిర్వహించారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కవితకు గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరికీ సీతారామచంద్రస్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండి ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవితం గడపాలని ఆమె ఆకాంక్షించారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ నితిన్ మాట్లాడుతూ మూడు రోజులుగా సాటాపూర్ గ్రామంలోని రామాలయంలో వేద పండితులు మరియు పీఠాధిపతుల మంత్రోచ్చారాణాల మధ్య పూజలు, యజ్ఞాలు, హెూమాలు,అభిషేకాలు నిర్వహించి విగ్రహ ప్రతిష్టాపన చేయడం జరిగిందన్నారు. ఈ విగ్రహ ప్రతిష్టాపన మహెూత్సవ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన గ్రామ పెద్దలు, గ్రామ యువకులు, మహిళలు, ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, ఏసీపీ శ్రీనివాస్, ఎస్ఐ చంద్రమోహన్,మాజీ సర్పంచ్, ఏకార్ పాషా, గ్రామ కమిటీ పెద్దలు,గ్రామస్తులు, యువకులు,మహిళలు మహిళలు పాల్గొన్నారు.

## యోగ సాధన తప్పనిసరి

**కలెక్టర్ కార్యాలయంలో యోగాపై అవగాహన**

3

**అంతర్జాతీయ యోగా దినోత్సవ దశాబ్ది ఉత్సవాలు**



## సైబర్ క్రైం నిందితుడి అరెస్టు



నిజామాబాద్ క్రైం, ప్రజాజ్యోతి, జూన్ 6 : నిజామాబాద్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ పోలీసు సిబ్బంది ఒక్కరి ని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరచడం జరిగింది . పాండురంగ్ సుభాష్ మహాపంకర్ ఏ సాగర్ వయస్సు: 30 సంవత్సరాలు, కాజూపడ బొరువల్లి ఈస్ట్ ముంబాయి మహారాష్ట్ర కు చెందిన వ్యక్తిని సైబర్ క్రైం పోలీసులు అరెస్టు చేసారు. ఇన్వెస్ట్మెంట్ పేరు మీద మోసం చేయడం ఇతనిపని. కంప్లైంటు ఐన శ్రావణ కుమార్ ను ఇన్వెస్ట్మెంట్ పేరుతో 31,36,900 /- లకు మోసపోయి సదరు మోసగాడు మహారాష్ట్రలో ఉంటూ తన యొక్క బ్యాంకు ఎకౌంటు ను ఉపయోగించి ఫిరాయాధి దారుడిని మోసం చేయడం జరిగింది. సదరు మూసాగాడిపై దేశ వ్యాప్తంగా 38 కేసులు నమోదు అయ్యాయి. మహారాష్ట్రలో ఉంటున్నాడని విషయం తెలిసి ఇన్స్పెక్టర్ ముఖిద్ పాషా సిబ్బంది సురేష్, నాగభూషణం, ప్రవీణ్, నరేష్ లు ఈ నెల ఒకటో తారీకు నాడు మా రాష్ట్ర వెళ్లారు నిన్న అనగా తేదీ 5-6-2025 న మహారాష్ట్రలో సదరు మోసగాడిని అరెస్టు చేసి అక్కడ సంబంధించిన కోర్టులో హాజరు పరిచి ఈరోజు రిమాండ్ నిమిత్తం మన ఇక్కడికి తీసుకొచ్చి ఇక్కడి కోర్టు లో హాజరు పరచగా 14 రోజులు జ్యూ డీషి యల్ రిమాండ్ విదించి నిజామాబాద్ జైల్ కు పంపారు.

## 79 మంది హెూంగార్డుల బదిలీలు

4

**ప్రతీ ఒక్కరు క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలి**

**జిల్లా ఎస్పి యం. రాజేష్ చంద్ర**



## కాంగ్రెస్ మాట తప్పదు.. మడమతిప్పదు

4

**ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు**

**ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ**

**మంజీరాను తోడేస్తున్నారు..!**

**కాంగ్రెస్ ద్వితీయ శ్రేణి నేతల ఇసుక దందా..**

**జుక్కల్, బాన్సువాడ, బోధన్ నియోజకవర్గాల్లో వెలుగులోకి..**

**ఎమ్మెల్యేలకు తలనొప్పిన క్యాడర్ తీరు**

**కొనసాగుతున్న అక్రమ ఇసుక రవాణా**

**రహస్య ప్రాంతాల్లో రాత్రుళ్లు డంప్ ...**

**పగలు యథేచ్ఛగా తరలింపు**



# ఇసుకాసురులు

(నిజామాబాద్ బ్యూరో - ప్రజాజ్యోతి - ఎడ్ల సంజీవ్)

ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని మంజీరా నది పరివాహక ప్రాంతంలోని జుక్కల్, బాన్సువాడ, బోధన్ నియోజక వర్గాల్లో ఇసుక దందా జోరుగా సాగుతోంది. హస్తం పార్టీ ద్వితీయ శ్రేణి నేతలు ఈ దందాను అడ్డు అదుపు లేకుండా కొనసాగిస్తున్నారు. ఇదంతా ముగ్గురు ఎమ్మెల్యేల కనుసన్నల్లో కొంత, ఎమ్మెల్యేల పేర్లు చెప్పి మరికొంత దందా చేస్తున్నారు. మంజీరా పరివాహక ప్రాంతంలో క్వారీల్లో తవ్వకాలకు అనుమతులు నిలిపివేసినా దొంగ చాటున పొరుగు రాష్ట్రాలకు, హైదరాబాద్ కు పెద్ద ఎత్తున ఇసుక అక్రమ రవాణా సాగిస్తున్నారు. స్ధానిక అవసరాలు, ప్రగతి పనుల పేరిట తాత్కాలిక అనుమతులు తీసుకుని వందల లారీల్లో ఇసుక రవాణా చేయడం జరుగుతుంది. రాత్రంతా డంపింగ్ చేసి పగలు తరలిస్తున్నారు.

**జుక్కల్ లో...**

జుక్కల్ నియోజకవర్గంలో అధికారిక క్వారీలను స్థాక ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు ఫిర్యాదుతో గతంలో మూసి వేశారు. ప్రస్తుతం ఆయన అనుచరులు దొంగ చాటున ట్రాక్టర్లలో తరలించి రహస్య ప్రాంతాల్లో డంప్ చేసి.. రాత్రి వేళ్లో టిప్పర్ల ద్వారా తరలిస్తున్నారు. ఎమ్మెల్యే పేరు చెప్పి కొందరు ఈ అక్రమ దందా నడిపిస్తున్నారనే ప్రచారం ఉండటంతో అధికారులు తలలు పట్టుకుంటున్నారు. ఎమ్మెల్యే సైతం విషయం బయటకు పొక్కకుండా పని కానివ్వాలని చెబుతున్నారనే ప్రచారం కూడా సాగుతోంది.

**బాన్సువాడలో...**

బాన్సువాడలోను అక్రమ ఇసుక రవాణా స్ధానిక ఎమ్మెల్యే పోచారంకు తలనొప్పిగా మారింది. అభివృద్ధి పనుల పేరు యువ నేత ముఖ్య అనుచరులు బీర్కూర్ క్వారీలో రాత్రి వేలల్లో తవ్వకాలు చేస్తున్నారు. లోకల్ లోనే కాకుండా పక్కనే ఉన్న ఇతర రాష్ట్రాలకు ఇసుకను పంపుతున్నారు. ఎమ్మెల్యే పోచారం పేరు చెప్పి ఈ అక్రమ దందా నడిపిస్తున్నారు ఆయన అనుచరులు. బిఆర్ఎస్ హయాం నుంచి ఇక్కడ అలవాటుగమారిన దందా ఇప్పుడు కూడా కొనసాగుతున్నది.

**బోధన్ లో...**

ఇక బోధన్ లోనూ మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి అనచురులు ఇసుక దందాలో రెచ్చిపోతున్నారు. మూడు పాయింట్లలో స్ధానిక అవసరాల పేరిట తవ్వకాలు చేస్తుండగా వీటిపై ఫిర్యాదులు వచ్చాయి. విమర్శలు రావడంతో ప్రస్తుతం తవ్వకాలను నిలిపి వేసేలా సుదర్శన్ రెడ్డి అధికారులకు ఆదేశించారు. ఇసుక దందాకు కాంగ్రెస్ పార్టీకి సంబంధం లేదని ఎమ్మెల్యే ఆయన ప్రెస్ మీట్ పెట్టి మరీ చెప్పడం చర్చనీయాంశంగా మారింది.

**ఆ నేతలదే హవా...**

మూడు నియోజకవర్గాల్లో ద్వితీయ శ్రేణి నేతలే ఇసుక వ్యాపారుల అవతారం ఎత్తారు. ఎమ్మెల్యేల కంట్లో నలుసుగా మారారు. ఎమ్మెల్యేల కనుసన్నల్లో ఈ దందా నడుస్తుందా.? లేదా.? అన్నది ఇప్పుడు అంతుచిక్కని ప్రశ్న. ఇప్పటికే ప్రభుత్వ నిఘా విభాగాలు ఈ అక్రమాలపై నిఘా వేసి విచారణ చేస్తున్నారు. అయితే ఏ విచారణ జరిగినా తమ వెంట ప్రజాప్రతినిధులు ఉన్నారనే ధైర్యంతోనే అక్రమ ఇసుక రవాణా చేస్తున్నామని బహిరంగగానే చెప్పడం గమనార్హం.



## జిల్లా ప్రజలకు బక్రీద్ శుభాకాంక్షలు : కలెక్టర్

**నిజామాబాద్ కలెక్టరేట్, ప్రజాజ్యోతి, జూన్ 06 :** బక్రీద్ వేడుకను పురస్కరించుకుని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. త్యాగానికి ప్రతీకగా నిలిచే బక్రీద్ వేడుకను ఆధ్యాత్మిక వాతావరణంలో ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. అన్ని వర్గాల ప్రజలు సుఖః సంతోషాలతో ఉండాలని, సౌభ్రాతృత్వం, సుహృద్భావ వాతావరణం వెల్లివిరియాలని కోరుకున్నారు. దాన ధర్మాలతో ఆధ్యాత్మిక కార్యక్రమాలలో నిమగ్నమైన ప్రజలు శనివారం నాటి వేడుకను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని అన్నారు.



## దివ్యాంగుల బడిబాట

**ఆర్మూర్, జూన్ 6 (ప్రజాజ్యోతి)** ఆర్మూర్ పట్టణంలో వ్యవసాయం మార్కెట్ కమిటీ ఆవరణలో స్నేహ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన దివ్యాంగుల బడిబాట శిబిరానికి మంచి స్పందన వచ్చిందని స్నేహ సొసైటీ కార్యదర్శి డాక్టర్ సిద్దయ్య తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆర్మూర్ ప్రాంతంలోని దివ్యాంగుల ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారని తెలిపారు. మానసిక వికలాంగుల అందుల ప్రత్యేక అవసరాల గుర్తింపు శిబిరాన్ని శుక్రవారం ఆరవ తేదీన వ్యవసాయ మార్కెట్ కమిటీ బస్టాండ్ ఎదురుగా ఆర్మూర్ లో నిర్వహించారు.ఆర్మూర్ నియోజకవర్గ ప్రాంతాల దివ్యాంగులు ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నందుకు సంతోషంగా ఉందన్నారు.18 సంవత్సరాల లోపు మానసిక వికలాంగులు, అంతత్వం ఉన్న పిల్లలు మాత్రం హాజరు అయ్యారని అన్నారు.బుద్ధి వికాసం చెందిన మానసిక వికలాంగులు, చదువులో వెనుకబడి ఉండటం చదివిన వెంటనే మర్చిపోవడం జ్ఞాపక శక్తి తక్కువ ఉండడం అడిగిన ప్రశ్నలకు వెంటనే సమాధానం చెప్పకపోవడం డౌన్ సింద్రోమ్,ఆటిజం,ఏ డి హెచ్ డి తో బాధపడుతున్న వారు. పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ భార్గవి, సూపర్వైజర్లు అంగన్వాడి టీచర్లు దివ్యాంగుల తల్లిదండ్రులు స్నేహ సొసైటీ బ్లైండ్ ఉపాధ్యాయులుపరమేశ్వరి, శారద, సౌందర్య, పద్మ,రవి, మౌనిక, వీణ, ఐసిడిఎస్ పాల్గొన్నారు.

# ఆటంకాలు ఉండొద్దు

**మరమ్మతు పనులను శరవేగంగా పూర్తి చేయాలి**

**అధికారులను ఆదేశించిన కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**

**క్షేత్రస్థాయిలో పనుల పరిశీలన**



**నిజామాబాద్ కలెక్టరేట్, జూన్ 06 :** నిజామాబాద్ జిల్లాకు నూతనంగా మంజూరైన జవహర్ నవోదయ విద్యాలయంలో ఈ ఏడాది నుండే తరగతులను నిర్వహించనున్న దృష్ట్యా మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని నాగారంలో గల ప్రభుత్వ జిల్లా విద్యా శిక్షణ సంస్థ (డైట్) కళాశాల ఆవరణలోని భవన సముదాయాలలో తాత్కాలికంగా జవహర్ నవోదయ విద్యాలయాన్ని నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శుక్రవారం డైట్ కాలేజీని సందర్శించి, తరగతుల నిర్వహణకు అనువైన పరిస్థితులు, అందుబాటులో ఉన్న వసతులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రస్తుత విద్య సంవత్సరంలో జవహర్ నవోదయలో ఆరవ తరగతిలో ప్రవేశాలు చేపట్టి తరగతులను నిర్వహించడం జరుగుతుందని, రెండు సెక్షన్లలో 80 మంది విద్యార్థిని, విద్యార్థులు ప్రవేశం పొందుతారని కలెక్టర్ అన్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థులతో పాటు అధ్యాపకులు, సిబ్బందికి తగిన వసతి, బోధనా తరగతుల నిర్వహణ వంటి వాటికి ఇబ్బందులు లేకుండా అవసరమైన సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని ఇంజినీరింగ్ విభాగం అధికారులను ఆదేశించారు. తరగతి గదులు, డార్మెటరీ, డైనింగ్ హాల్, లైబ్రరీ, బాలబాలికలకు వేర్వేరుగా హాస్టల్ భవనాలు, స్టాఫ్ క్వార్టర్స్ కోసం ఎంపిక చేసిన గదులను కలెక్టర్ పరిశీలించారు. తాత్కాలిక భవనాలలో కొనసాగుతున్న మరమ్మతు పనులను శరవేగంగా జరిపించాలని, నూతన విద్యా సంవత్సరం తరగతులు ప్రారంభం అయ్యే నాటికి, ఈ నెల 12వ తేదీ లోపు పనులను పూర్తి చేయించాలని సూచించారు. లీకేజీలు లేకుండా మరమ్మతు పనులను నాణ్యతతో జరిపించాలని, చెత్తాచెదారం, నిరుపయోగంగా ఉన్న వస్తువులను తొలగించి భవన సముదాయాలను పరిశుభ్రం చేయించాలని అన్నారు. శాశ్వత భవనం అందుబాటులోకి వచ్చే వరకు జవహర్ నవోదయ విద్యాలయం డైట్ కళాశాల ప్రాంగణంలోని భవన సముదాయాల్లోనే కొనసాగనున్న నేపథ్యంలో, మరమ్మతు పనులు పక్కాగా జరిపించి అవసరమైన అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చొరవ చూపాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా విద్యా శాఖ అధికారి పి.అశోక్, జవహర్ నవోదయ విద్యాలయం ఇంచార్జ్ ప్రిన్సిపాల్ యోహన్నన్, పంచాయతీరాజ్ ఈ.ఈ శంకర్ తదితరులు ఉన్నారు.

## బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీపీ మోబిన్ ఖాన్



**రెంజల్, జూన్ 06(ప్రజాజ్యోతి):** బక్రీద్ వేడుకను పురస్కరించుకొని మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. త్యాగానికి ప్రతీకగా నిలిచే బక్రీద్ వేడుకను ఆధ్యాత్మిక వాతావరణంలో ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. అన్ని వర్గాల ప్రజలు సుఖః సంతోషాలతో ఉండాలని, సౌభ్రాతృత్వం, సుహృద్భావ వాతావరణం వెల్లివిరియాలని కోరుకున్నారు. దాన ధర్మాలతో ఆధ్యాత్మిక కార్యక్రమాలలో నిమగ్నమైన ప్రజలు శనివారం నాటి వేడుకను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని అన్నారు.

## నేరస్తుడి అరెస్ట్



**నిజామాబాద్ క్రైం, ప్రజాజ్యోతి, జూన్ 6 :** 24 కేసులలో నాన్ బెయిల్ వారెంట్ ఇష్యూ అయిన నేరస్థుని నిజామాబాదు సి.సి.ఎస్ పోలీసులు పట్టుకున్నారు. కామారెడ్డి జిల్లాలో గత కొన్ని సంవత్సరాలుగా నేరాలకు పాల్పడుతూ పోలీసులకు చిక్కకుండా తిరుగుతున్న బబ్లు బాలాజీ గైక్వాడ్ అలియాస్ ధన్ల బాబు ( 47) ఖానాపూర్, గ్రామము, దేగ్లూర్ తాలూకా, నాందేడ్ జిల్లాకు సంబంధించిన ఇతను నాన్ బెయిల్ వారెంట్స్ ఇష్యూ అయినా కానీ ఇప్పటికీ పోలీసులకు చిక్కకుండా నేరాలు చేస్తూ తిరుగుతున్నారు. ఇతని కోసం పోలీసులు గత కొన్ని సంవత్సరాలుగా ఎంత గాలించినా చిక్కడం లేదు. ఇతనిపై ఇప్పటి వరకు 24 వారెంట్లు ఇష్యూ కావడం జరిగింది. ఈ నేరస్తుడు నిజామాబాద్ పరిసర ప్రాంతాలలో నేరాలు చేయడానికి తిరుగుతున్నట్లు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, సమాచారం రాగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు నిజామాబాదు సి.సి.ఎస్ పోలీసులు చాకచక్యముగా పట్టుకొని కామారెడ్డి పోలీసు వారికి అప్పగించారు. నేరస్తుని పట్టుకోవడంలో నిజామాబాద్ సిసిఎస్ ఏసిపి కె. నాగేంద్ర చారి , సిసిఎస్ సీ.ఐ సురేష్, సిసిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## 'జనం సాక్షి' ఎడిటర్ పై కేసు... పత్రికా స్వేచ్ఛపై దాడిగా పరిగణించాల్సిందే

**కాదేపురం గంగన్న రాష్ట్ర అధ్యక్షులు టీఎస్ఎస్ డబ్ల్యూజేఫ**

**నిజామాబాద్ అర్బన్, ప్రజాజ్యోతి, జూన్ 06 :** జనం సాక్షి పత్రిక ఎడిటర్ మహ్మద్ ముజీబుల్ రెహమాన్ పై నమోదు చేసిన కేసును పత్రికా స్వేచ్ఛపై దాడిగా పరిగణించాల్సిందేనని, ఆ కేసును వెంటనే ఎత్తివేయాలని తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు కాదేపురం గంగన్న డిమాండ్ చేశారు. ఈ మేరకు అయన శుక్రవారం ఓ పత్రిక ప్రకటనను విడుదల చేశారు. ఎవరికైనా వ్యతిరేకంగా వార్తలు రాస్తే ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు ఫిర్యాదు చేయాలే కానీ అక్రమంగా కేసులు నమోదు చేయటం ఎంతవరకు సమంజసమని అయన విమర్శించారు. పెద్ద ధన్వాడలో ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా జరిగిన నిరసన కార్యక్రమంలో రెహమాన్ లేనప్పటికీ ఫ్యాక్టరీ యాజమాన్యం రెహమాన్ పై ఫిర్యాదు చేయడం, దానికి రాజోలి పోలీసులు కేసు నమోదు చేయడం కక్ష సాధింపు చర్యేనని పేర్కొన్నారు. ఇది ముమ్మాటికి పత్రిక స్వేచ్ఛపై దాడి చేయడమేనని, ప్రజల నిరసన, వ్యతిరేకతను జనంసాక్షి పత్రికలో ప్రచురించడంతో ఫ్యాక్టరీ యాజమాన్యం తట్టుకోలేకనే ఇలాంటి చర్యలకు పాల్పడిందని అయన ఆరోపించారు. జనం సాక్షి ఎడిటర్ పై పెట్టిన కేసును విరమించుకోకుంటే రాష్ట్ర స్థాయిలో ఉద్యమం చేపడతామని అయన హెచ్చరించారు



# డబుల్ ఇళ్లను వెంటనే పంపిణీ చేయండి

**ఆగస్టు 15న బీజేపీ తరపున పేదలకు గృహ ప్రవేశం చేపిస్తాం**

**బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి**



**నిజామాబాద్ అర్బన్, ప్రజాజ్యోతి, జూన్ 6:** నిజామాబాదు జిల్లా లోని నూతన కలెక్టర్ కార్యాలయం పక్కన ఉన్న డబుల్ బెడ్ రూమ్ లను బీజేపీ నాయకుల తో కలిసి సందర్శించారు ఈ సందర్బంగా జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచరి మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను ప్రభుత్వ విఫలతతో ఇప్పటికీ పేదలకు అందించకుండా నిలిపివేయడం తీవ్ర ఆవేదన కలిగిస్తోంది. ప్రజల హక్కుల్ని కాలరాసే విధంగా వాటిని మూలుగులు పెట్టడం కాంగ్రెస్ ప్రభుత్వ పాలనాకీ పరిపాటికీ నిదర్శనం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు పేదల హక్కు. ఇది ఎవరి సొత్తు కాదు. ప్రభుత్వం వెంటనే పంపిణీ ప్రారంభించాలి. లేకపోతే, స్వాతంత్ర్య దినోత్సవం అయిన 2025 ఆగస్టు 15న బీజేపీ ఆధ్వర్యంలో పేదల కోసం తాళాలు పంపిణీ చేస్తాం.గృహ ప్రవేశలు చేపిస్తామని జిల్లా యంత్రాగానికి తెలియచేస్తున్నాము ఇది మా డిమాండ్ కాదు ు ప్రజల గళం అన్నారు డబుల్ బెడ్‌రూమ్‌లను ఇస్తామంటూ హామీలు ఇచ్చిన కాంగ్రెస్ నేతలు ఇప్పుడు మూసివేసిన గోడలతో రాజకీయాలు చేస్తున్నారు.ఇక్కడ పరిస్థితి చూస్తే ఎంత దారుణం పాములు, తిరుగుతున్నాయి చెట్లు మొలకెత్తి కట్టిన ఇండ్లు పేరుకు పోతున్నాయి కలెక్టర్ కార్యాలయానికి కుతవేటు దూరంలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ లు పరిస్థితి ఇలా ఉంటే ఏందీ అని తీవ్ర స్థాయి లో మండిపడ్డారు 10సంవత్సరల కెసిఆర్ పాలనా లో ప్రజలకు ఇవ్వకుండా మోసం చేశారు ఇప్పుడు ఇందిరమ్మ కమిటీలా పేరున కాలయాపన చేస్తూ పేదల కు ఇండ్లు ఇవ్వకుండా వారితో చెలగాటం ఆడుతున్నారు ఇది సరైన పద్ధతి మీకు పేద ప్రజల మీద ఎలాంటి ప్రేమ ఉన్న వెంటనే వారికీ అందచేయండి అన్నారు ప్రజల కన్నీళ్ల మీద హాస్యం చేయడం సిగ్గుచేటు బీజేపీ నాయకులు, కార్పొరేటర్లు, గ్రామీణ ప్రజాప్రతినిధులతో కలిసి పేదల గృహ కలను నిజం చేయడమే లక్ష్యంగా పోరాటాన్ని ముమ్మరం చేయనున్నట్టు దినేష్ పటేల్ గారు స్పష్టం చేశారు.బీజేపీ పోరాటం %-% ప్రజల హక్కుల కోసం ఇళ్లపై రాజకీయాలు ఆపండి వెంటనే పంపిణీ ప్రారంభించండి!

ఈ విషయంలో ప్రజలు ప్రభుత్వంపై విశ్వాసం కోల్పోకముందే, సరైన నిర్ణయం తీసుకోవాలని, లేకపోతే ప్రజలతో కలిసి బీజేపీ ఉద్యమానికి సిద్ధమవుతుందని హెచ్చరించారు ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి పోతంకర్ లక్ష్మి నారాయణ, రూరల్ కన్వీనర్ పద్మ రెడ్డి, జగన్ రెడ్డి, శంకర్ రెడ్డి,మాస్టర్ శంకర్, ఆనంద్, నరేష్, అమంద్ విజయ్ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



## బడిబాట.. ప్రారంభం

**ఏర్గట్ల జూన్ 06 (ప్రజాజ్యోతి)** మండలంలోని గుమ్మిర్యాల్ జిల్లా పరిషత్ హై స్కూల్ పాఠశాల బడిబాట కార్యక్రమం ప్రారంభించు కొని, ఏర్గట్ల మండల తహశీల్దార్ మల్లయ్య చే పాఠశాల పాంప్లెట్ మరియు బ్రోచర్ విడుదల చేయడం అయినది . ఈ సందర్భంగా మాట్లాడుతూ.... బడిబాట లో విద్యార్థుల సంఖ్యను పెంచి , ఉపాధ్యాయులు తల్లిదండ్రులు ఆశించిన స్థాయిలో బోధన చేసి ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలు అన్ని రంగాల్లో ముందుండేలా కృషి చేయాలని కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, మండల విద్యాశాఖాధికారి బి.ఆనంద్ రావు మాట్లాడుతూ.... ప్రభుత్వం ఆధ్వర్యంలో నడిచే అన్ని పాఠశాలలు ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ఉండేలా సకల సౌకర్యాలు కల్పిస్తుందని అందరూ ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక, ఉన్నత, అంగన్ వాడి పాఠశాలల ఉపాధ్యాయులు ,గ్రామ పంచాయతీ సెక్రటరీ, గ్రామస్థులు మరియు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## యోగ సాధన తప్పనిసరి

**కలెక్టర్ కార్యాలయంలో యోగా అవగాహన**

**అంతర్జాతీయ యోగా దినోత్సవ దశాబ్ది ఉత్సవాలు**

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 6.** అంతర్జాతీయ యోగా దినోత్సవ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణలో ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం యోగ అవగాహన మరియు సాధన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) శ్రీ విక్టర్, టిఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు నరాల వెంకట్ రెడ్డి,టిజివోస్ జిల్లా కార్యదర్శి సాయిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించి ముఖ్యమైన అంశాలపై ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "నిత్యజీవితంలో యోగాన్ని భాగంగా చేసుకోవాలి. శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత కోసం యోగ సాధన తప్పనిసరి. ప్రస్తుతం కరోనా కేసులు మళ్లీ పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ రోగనిరోధక శక్తిని పెంపొందించుకోవాలి, అలాగే వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి" అని సూచించారు. ఈ కార్యక్రమంలో మరో ముఖ్యాంశంగా, "ఆయుర్ చైతన్యం ఆయుర్వేద మరియు పంచకర్మ వైద్యశాల" ప్రోప్రైటర్ డాక్టర్ చైతన్య సురేష్ సహకారంతో యోగ శిక్షకులు మరియు యోగ సాధకులకు ప్రత్యేకంగా రూపొం దించిన స్పాన్సర్డ్ టి-షర్ట్స్ ఆవిష్కరించడం జరిగింది. టీఎన్జీవో ఎస్ సహాధ్యక్షులు ఎం. చక్రధర్, ఉపాధ్యక్షులు లక్ష్మణ్, జాయింట్ సెక్రటరీ గణేష్, టీజీ ఓఎస్ సంయుక్త కార్యదర్శి నరసింహులు ,జిల్లా ఆయుష్ ప్రోగ్రాం మేనేజర్ ఆకుల శ్రీకాంత్, ఆయుష్ వైద్యాధికారులు డా. వెంకటేశ్వర్లు, డా. దేవయ్య, డా. విజయ, డా. చైతన్య, డా. నసీం సుల్తానా,ఆయుష్ పారామెడికల్ సిబ్బంది శ్రీనివాస్, మహమ్మద్ బైగు, కిషోర్,యోగ శిక్షకులు, ఇతర శాఖల అధికారులు మరియు ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## కానిస్టేబుల్ పై సస్పెన్షన్ వేటు

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 6.** బాధ్యతారాహిత్య ప్రవర్తన, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎవరినీ ఉపేక్షించేది లేదని కామారెడ్డి జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర స్పష్టం చేశారు. కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ యస్. రాకేశ్ గౌడ్ గురువారం ఎలాంటి అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు కావడం ఆదేవిధముగా మద్యం సేవించి ప్రయాణించడంతో తాడ్వాయి పోలీసు స్టేషన్ పరిదిలో వాహనం ప్రమాదానికి గురవడముతో చెక్ చేయగా శ్వాస పరీక్షలో అధిక మద్యం స్థాయి నిర్ధారణ కావడం జరిగింది. పోలీస్ ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించిన రాకేశ్ గౌడ్ పై సంబంధిత పోలీసు స్టేషన్ యస్ఐ నివేదిక పంపడం జరిగింది. ఈ నివేదిక ఆధారంగా జిల్లా ఎస్పీ శ్రీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ యస్. రాకేశ్ గౌడ్, కానిస్టేబుల్ ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.



## ప్రభుత్వ పాఠశాలల్లో గ్రామసభలు

### బడిబాటలో భాగంగా నిర్వహణ

**రాజంపేట, జూన్ 6 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల కేంద్రంతో పాటు మొత్తం మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో శుక్రవారం ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట-2025 కార్యక్రమంలో భాగంగా గ్రామసభలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ గ్రామసభల ప్రధాన ఉద్దేశ్యం తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలలో అందుబాటులో ఉన్న సదుపాయాలపై అవగాహన కల్పించడం మరియు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల వైపు మళ్లించడమేనని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈఓ పూర్ణ చంద్రరావు మాట్లాడుతూ, "పడిన బడిఈడు పిల్లలు తప్పకుండా బడిలో చేరాలి. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తోంది. ఉచిత పాఠ్యపుస్తకాలు, రెడ్డి బుక్స్, రెండు జతల ఏకరూప దుస్తులు, మధ్యాహ్న భోజనం, వారానికి మూడు కోడిగుడ్లు, రాగి అంబలి, డిజిటల్ తరగతులు, మంచి ఆటస్థలం, గ్రంథాలయం ఇవన్నీ ప్రభుత్వ పాఠశాలల్లోనే లభిస్తున్నాయి," అని పేర్కొన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో అధిక వ్యయం లేకుండా, ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్యను అందుకోవచ్చని, తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్తు కోసం ప్రభుత్వ పాఠశాలలను ఎంచుకోవాలని పూర్ణ చంద్రరావు పిలుపునిచ్చారు. ఈ గ్రామసభల్లో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, గ్రామ పెద్దలు పాల్గొని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిపై తమ సూచనలు, అభిప్రాయాలు వెల్లడించారు. విద్యా వ్యవస్థను బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ గ్రామసభలు నిర్వహించబడ్డాయని నిర్వాహకులు తెలియజేశారు.

## ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా సేవా సమితి



**కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి న్యూస్ జూన్ 6:** కామారెడ్డి జిల్లా మాదిగ సేవా సమితి దోమకొండ మండల కేంద్రంలో దోమకొండ లింగం వాటర్ ట్యాంక్ క్లీన్ చేసే సమయంలో కరెంట్ షాక్ తో మరణించడం జరిగింది అతని కుటుంబానికి కామారెడ్డి జిల్లా మాదిగ సేవా సమితి అండగా నిలిచింది.వారి కుటుంబ సభ్యులకు మాదిగ సేవా సమితి సభ్యులు వాళ్లకు తోచినంత సహాయం చేయగా 3100 వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భవానిపేట్ గంగని రాజేందర్ గారు. కన్నపురం దేమేరాజు గారు. కన్నపురం దేమె రాజలింగం గారు. కామారెడ్డి మరిపల్లి అరుణ్ గారు.దోమకొండ గ్రామానికి చెందిన నాగారం నరసింహులు గారు. మరియు మాదిగ సేవా సమితి సభ్యుల సమక్షంలో 3100 రూపాయలు వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది.





## బడిబాట.. ప్రారంభం

**ఏర్గట్ల జూన్ 06 (ప్రజాజ్యోతి)** మండలంలోని గుమ్మిర్యాల్ జిల్లా పరిషత్ హై స్కూల్ పాఠశాల బడిబాట కార్యక్రమం ప్రారంభించు కొని, ఏర్గట్ల మండల తహశీల్దార్ మల్లయ్య చే పాఠశాల పాంప్లెట్ మరియు బ్రోచర్ విడుదల చేయడం అయినది . ఈ సందర్భంగా మాట్లాడుతూ.... బడిబాట లో విద్యార్థుల సంఖ్యను పెంచి , ఉపాధ్యాయులు తల్లిదండ్రులు ఆశించిన స్థాయిలో బోధన చేసి ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలు అన్ని రంగాల్లో ముందుండేలా కృషి చేయాలని కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, మండల విద్యాశాఖాధికారి బి.ఆనంద్ రావు మాట్లాడుతూ.... ప్రభుత్వం ఆధ్వర్యంలో నడిచే అన్ని పాఠశాలలు ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ఉండేలా సకల సౌకర్యాలు కల్పిస్తుందని అందరూ ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక, ఉన్నత, అంగన్ వాడి పాఠశాలల ఉపాధ్యాయులు ,గ్రామ పంచాయతీ సెక్రటరీ, గ్రామస్థులు మరియు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



## ఉచిత పుస్తకాల పంపిణీ

**ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిది జూన్ 06** పెద్ద కొడపగల్ మండలంలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు వివిధ తరగతులకు సంబంధించిన పాఠ్య పుస్తకాలను మండల ప్రత్యేక అధికారి కిషన్, మండల విద్యాధికారి ప్రవీణ్ కుమార్ అందజేశారు. అనంతరం ప్రత్యేక అధికారి కిషన్ మాట్లాడుతూ... ప్రతి పాఠశాలకు, పాఠశాల ప్రారంభానికి ముందే పాఠ్య పుస్తకాలను పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ప్రవీణ్ కుమార్ వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మాట తప్పదు.. మడమతిప్పదు

### ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు

### ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 6.** కామారెడ్డి నియోజకవర్గం బిక్నూర్ మండల కేంద్రంలో హరిజన వాడ గిద్ద హరిజనవాడ కుమ్మరి గల్లి లోని ఇల్లు లేని లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించడం జరిగింది శుక్రవారం ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ ఇంద్రమ్మ ఇల్లు పనులను ముగ్గు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ రాష్ట్రం అప్పుల్లో ఉన్న పేదలకు ఇచ్చిన మాట ప్రకారం హామీలను అమలు చేస్తున్నాం. కాంగ్రెస్ పార్టీ మాట తప్పదు మడమతిప్పదు. కాంగ్రెస్ హామీ ఇస్తే తప్పకుండా నెరవేరుస్తుంది. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ఈరోజు ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు కట్టి ఇవ్వడం జరుగుతుంది. రాష్ట్రవ్యాప్తంగా సుమారు నాలుగు లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసాం ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున మంజూరయ్యాయి. కామారెడ్డి నియోజకవర్గానికి 3028 మంది లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగింది త్వరలో 472 లబ్ధిదారులను ఎంపిక చేస్తారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు హామీలను అమలు చేస్తూ ఎన్నికల్లో హామీ ఇవ్వని పథకాలు కూడా అమలు చేస్తున్నాం. 500 రూపాయలకే వంట గ్యాస్ సిలిండర్. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం. 2 లక్షల రుణమాఫీ రైతు భరోస అందజేస్తున్నాం. 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు అందిస్తున్నాం. కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ఆరోగ్యశ్రీ సీఎంఆర్ఎఫ్ చెక్కులను సకాలంలో అందజేస్తున్నాం. రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం సృష్టించి ఫామ్ హౌస్ లో పడుకొని ఇది చేయలేదు అది చేయలేదంటున్నారు. మీలా స్కాములు కమిషన్లు కబ్జాలు చేసి కుటుంబా అభివృద్ధి పార్టీ నాయకుల అభివృద్ధి కాకుండా పేద ప్రజల అభివృద్ధి కోసం పనిచేస్తున్నాం.

## అమ్మ మాట.....అంగన్వాడీ బాట

### సూపర్వైజర్ పద్మావతి



**ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిది జూన్ 06** అమ్మ మాట అంగన్వాడి బడిబాట కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మావతి పాల్గొన్నారు. పిట్లం మండలంలోని గోద్మేగాం గ్రామంలో అంగన్వాడీ టీచర్లు అపర్ణ,సంగమ్మతో కలిసి అమ్మ మాట..అంగన్వాడి బాట కార్యక్రమములో పాల్గొన్నారు. ఆనంతరం సూపర్వైజర్ పద్మావతి మాట్లాడుతూ...మూడు నుండి ఆరు సంవత్సరాల వయసు గల పిల్లలను అంగన్వాడి సెంటర్లలో చేర్పించవలసిందిగా పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా ఆ వయసు పిల్లలను అంగన్వాడీలో చేర్పించడం వలన పిల్లలలో మొదలయ్యే ఎదుగుదల గురించి క్షుణంగా తల్లిదండ్రులకు వివరించారు.మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లలను అంగన్వాడీలో చేర్పించడం వలన పిల్లలలో మానసిక ఉల్లాసం మరింత పెరుగుతుందని వారు తెలియజేశారు. పిల్లల పెరుగుతున్న వయసును గుర్తించుకొని వారికి ప్రాథమిక పాఠశాలపై అవగాహన కలిగే విధంగా అంగన్వాడి పాఠశాలలో మాత్రమే నేర్పడం జరుగుతుందని అన్నారు పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ అమ్మ మాట అంగన్వాడి బడిబాట అంటూ వారు గ్రామమంతా ర్యాలీ నిర్వహించారు అంగన్వాడీలో చదువు ఆరోగ్యంతో పాటు పిల్లల మానసిక ఉల్లాసానికి ఆటలు బోధనలోనూ కొత్త పద్ధతులతో సరికొత్త విద్య అందుచడం జరుగుతుంది అన్నారు.రెండున్నరల వయసు వారి నుంచి ఐదేళ్ల పిల్లల వరకు ఆకర్షితలై ప్రతి అంశంలోనూ మెరుగుపడుతున్నాయి. ఓవైపు కేంద్రంలోనూ కొత్త విధానంలోకి తీసుకురావడంతో పాటు మరోవైపు బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నారు అమ్మ మాట అంగన్వాడి బాట పేరుతో ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టింది అంగన్వాడీ టీచర్లు అపర్ణ, సంగమ్మ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# 79 మంది హెూంగార్డుల బదిలీలు

### - ప్రతీ ఒక్కరు క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలి

### - జిల్లా ఎస్పి యం. రాజేష్ చంద్ర




**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 6.** జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర శుక్రవారం కామారెడ్డి జిల్లాలో మూడు సంవత్సరాల కంటే ఎక్కువ కాలం ఒకే పోలీస్ స్టేషన్ లేదా వివిధ కార్యాలయాలలో విధులు నిర్వహిస్తున్న హెూంగార్డులకు బదిలీలు చేశారు. సంబంధిత హెూంగార్డుల విల్లింగ్ స్టేషన్లు, వారి సీనియారిటీని, ఆరోగ్య పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని, కౌన్సిలింగ్ పద్ధతిలో పారదర్శకంగా బదిలీలు నిర్వహించినట్టు జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ హెూంగార్డులు ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో తమకు కేటాయించిన పోలీస్ స్టేషన్‌లలో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. విధుల్లో క్రమశిక్షణతో పాటు నిబద్ధత, నిజాయితీ ఉండాలని స్పష్టం చేశారు. ఎవరికి ఎలాంటి సమస్యలు ఉన్నా, స్వయంగా ఆఫీసులో వచ్చి తనను సంప్రదించి పరిష్కరించుకోవాలని సూచించారు. పోలీస్ ఉద్యోగంలో క్రమశిక్షణకు ఎంతో ప్రాధాన్యత ఉందని, ఒక్కరి తప్పు మొత్తం శాఖపై ప్రభావం చూపుతుందని గుర్తు చేశారు. అందువల్ల హెూంగార్డులు జాగ్రత్తగా, నీతి, నిజాయితీతో విధులు నిర్వహించి, ప్రజలకు మంచి సేవలు అందించాలని పేర్కొన్నారు. హెూంగార్డులను ఎంప్టీ సెక్షన్, జనరల్ డ్యూటీ, బ్లూ కోట్స్, ట్రాఫిక్ వంటి విభాగాల్లో నియమించామని, వారు తమ కేటాయించిన విభాగాల్లో నైపుణ్యాన్ని మెరుగుపరచుకోవాలని ఎస్పీ సూచించారు. తమ కొత్త నియామక ప్రాంతాల్లో హెూంగార్డులు మరింత నిబద్ధతతో ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ యాకూబ్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ తిరుపయ్య, ఆర్ఐ లు నవీన్ కుమార్, కృష్ణ , హెూంగార్డ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భారీగా పిడిఎస్ బియ్యం పట్టివేత




## సుమారు 113 క్వింటాళ్ల బియ్యం డీసీఎం తో సహా సీజ్..?

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 6.** కామారెడ్డి పట్టణం, రాజీవ్ నగర్ కాలనీ నందు ఒక ఇంటిలో శుక్రవారం ఉదయం 4 గంటల సమయంలో అక్రమంగా పిడిఎస్ రైస్ ని అక్రమంగా నిలువ ఉంచారు అనే సమాచారం మీద, కామారెడ్డి సిసిఎస్, టాస్క్ ఫోర్స్ పోలీస్ సిబ్బంది. రైడ్ చేసి, ఒక డీసీఎం వాహనాన్ని మరియు అందులో ఉన్న దాదాపు 113 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యము ను స్వాధీన పరుచుకొని, అక్రమముగా పిడిఎస్ బియ్యాన్ని నిల్వ చేసి రవాణా చేస్తున్న వ్యక్తిని విచారించగా, అతని పేరు షేక్ అర్బజ్ , తండ్రి పేరు యూసఫ్, (24) నివాసము రాజీవ్ నగర్ కాలనీ, కామారెడ్డి అని ,డీసీఎం వాహనాన్ని కిరాయికి తీసుకొని వచ్చి జగిత్యాల పట్టణానికి తరలించాలని అనుకున్నట్టుగా ఒప్పుకోగా, ఇట్టి వారిపై తగు చర్య గురించి సివిల్ సప్లై అధికారులకు తెలియపరచగా, వారు వచ్చి ఇట్టి బియ్యాన్ని స్వాధీనం చేసుకొని, వాహనము మరియు అక్రమంగా తరలిస్తున్న వ్యక్తి షేక్ అర్బజ్ లపై చర్య గురించి దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేయడం జరిగింది.

# అభివృద్ధిలో దూసుకుపోతున్న భారత్

## ఇది ప్రధాని మోదీ ఘనత



**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి జూన్ 6** కేంద్రంలో నరేంద్ర మోదీ గారు ప్రధాన మంత్రిగా బాధ్యతలు తీసుకొని 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఈ రోజు బీబీపేట మండల కేంద్రంలోని లక్ష్మి నరసింహ కళ్యాణ మండపం లో మండల అధ్యక్షుడు అల్లం ప్రవీణ్ అధ్యక్షతన 11 సంవత్సరాల మోదీ ప్రభుత్వం – సంకల్ప సహకారం కార్యక్రమంలో భాగంగా మండల కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కామారెడ్డి బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ కుంటా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ సర్జికల్ స్ట్రైక్, వికసిత భారత్, ఆత్మనిబ్బర్ భారత్, ఆపరేషన్ సింధూర్, రామ మందిర నిర్మాణం, 370 ఆర్టికల్ రద్దు వంటి సాహసోపేత నిర్ణయాలకు తీసుకున్న నరేంద్ర మోదీ గారు ప్రధానిగా 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజలకి మోది ప్రభుత్వం సాధించిన విజయాలు వివరించడం ప్రతి బీజేపీ కార్యకర్త బాధ్యత అని, కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో అవినీతి స్కాం లతో మగ్గిపోయిన భారత్ మోది ప్రధాని అయిన తరువాత అభివృద్ధి పరంగా దూసుకు పోవడమే కాకుండా ప్రపంచ దేశాలు అన్ని భారత్ తో సత్సంబంధాలు కొనసాగించాలని ఉవ్విళ్లూరే స్థాయికి చేర్చిన ఘనత మోదీ గారికి చెలుృతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు అల్లం ప్రవీణ్, ఓబీసీ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి నక్క రవీందర్, బీజేవైఎం అధ్యక్షులు పోసు శివ కుమార్, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి పిడుగు శ్రీనివాస్, వివిధ గ్రామాల అధ్యక్షులు నాయకులు పాల్గొన్నారు.



# ఎన్ఎంఎంఎస్ స్కాలర్ షిప్ కు ఎంపికైన తుజాల్పూర్ జెడ్పీహెచ్ఎస్ విద్యార్థిని

బిబిపేట్ మండల్ ప్రజా జ్యోతి జూన్ 6 బిబిపేట్ మండలంలోని తుజాల్పూర్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో చదువుతున్న 8వ తరగతి విద్యార్థిని పూజ శ్రీ ఎన్ఎంఎంఎస్ స్కాలర్ షిప్ కు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఎంఈఓ అశోక్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా పూజ శ్రీ కి ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం గ్రామస్తులు అభినందనలు తెలిపారు. పదవ తరగతిలో 543 అత్యధిక మార్కులతో పాఠశాల 100% ఉత్తీర్ణత సాధించినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు.

# ఇందిరమ్మ ఇళ్ల అవగాహన సదస్సు

బిబిపేట్ మండల్ ప్రజా జ్యోతి జూన్ 6 బిబిపేట మండల కేంద్రంలోనీ మండల అభివృద్ధి కార్యాలయంలో మురళి ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులకు ఇందిరమ్మ ఇళ్ల కోసం చేశారు. ఇటీలను 400 స్క్వేర్ ఫీట్ నుండి 600 స్క్వేర్ ఫీట్ మధ్యలో నిర్మించాలని మరియు లబ్ధిదారుల యొక్క బ్యాంక్ ఖాతా రెగ్యులర్గా ఉండాలని లబ్ధిదారులకు వివరించి చెప్పాలని చెప్పారు. లేనిచో బేస్మెంట్ లెవెల్ వచ్చిన తర్వాత ప్రభుత్వం నుండి వచ్చే డబ్బులు ఖాతాలో పడక లబ్ధిదారులు నష్టపోతారని వివరించారు. లబ్ధిదారులు అందరూ ఇల్లు కట్టుకునేలా చూడాలని వారికి వివరించారు. ఇట్టి కార్యక్రమంలో డిపిఓ మురళి కామారెడ్డి హౌసింగ్ మురళి ఏఈ సుభాష్ ఏ ఈ హౌసింగ్ బిబిపెట్ లహరి మండల పరిషత్ అభివృద్ధి అధికారి పూర్ణ చంద్రోదయ కుమార్ బిబీపేట గ్రామ సెక్రెటరీ రమేష్ మరియు మండల కార్యదర్శి పాల్గొన్నారు.

